# బహుమతి

అది జీతాలు సరిపోని తరగతి.. చిల్లరకొట్లో ఖాతాలు పెంచే తరగతి. మొహమాటాల తరగతి... అరుంధతి నక్షత్రం కన్నా అప్పును బాగా చూస్తున్న తరగతి – మధ్యతరగతి అని తెలిసిపోయే వుంటుంది. ఆ తరగతికే చెందుతాడు పాపం కృష్ణమూర్తి.

ఎం. ఎ. చేశాడు. ఎన్నో పరీక్షలు వ్రాశాడు. ఇంటర్వ్యూలకు వెళ్ళాడు. పెద్ద ఉద్యోగాలు వెక్కిరించుకుంటూ వెళ్ళిపోయాయి, నీకు నాకూ ఏ విధమైన సంబంధం లేదన్నట్టు. అయితే కొన్నేళ్ళకి ఓ పెద్ద ఆఫీసులో చిన్న అకౌంట్స్ క్లర్క్‌గా జాయినైపోయాడు.

పాతవాళ్ళ ఛాదస్తమో, తన అనాలోచనో అయిదుగురు పిల్లలకు తండ్రయ్యాడు.

సరిపోని సంపాదన.

చికాకు కలిగించే ఆఫీసు వాతావరణం.

సమస్యల సాలెగూడు లాంటి ఇల్లు ... క్రమక్రమంగా మూర్తిలో కోపాన్ని పెంచాయి.

ఇద్దరమ్మాయిలు పెళ్ళికెదిగొచ్చారు. 'ఆడపిల్లలకి అంత చదువు ఎందుకురా' అంది మామ్మ. దాంతో వాళ్ళ చదువులకు బ్రేకు పడింది.

ఇక చదివిద్దామన్నా చదువు అంటని ఇద్దరు కొడుకులు. బలహీన పద్మ భార్యకి మందులు... డాక్టర్ ఫీజులు.

* * * *

ఆ రోజు ఆఫీసులో హెడ్‌గుమస్తా కోటేశ్వర్రావుకు ట్రాన్స్‌ఫర్ అయింది. ఆ సందర్భంగా పార్టీ అన్నారంతా. ఓ ఇరవై నోటు మూర్తి జేబు ఖాళీ చేసేసింది.

అది జరిగి వారమైనా కాలేదు. బంధువులింట్లో ఏదో పెళ్ళి ఓ పాతికపెట్టి ఓ స్టీలు పళ్ళెం.

'డబ్బు ఇబ్బందుల్లో వున్నప్పుడే ఇలాంటివి మరి ఎక్కువవుతాయి' అనుకున్నాడు.

ఆఫీసు నుంచి ఇంటికి రాగానే చెప్పింది భార్య – "ఏమండీ ఇల్లుగలావిడ వచ్చేనెల నుంచి మరో యాభై పెంచితే సరేసరి లేకపోతే మరో ఇల్లు చూసుకోమని ఖచ్చితంగా చెప్పేసింది."

"మనమిచ్చే అద్దెకి మరో ఇల్లు దొరుకుతుందా... తప్పదు.. ఇక్కడే అడిగినంతా ఇచ్చుకుని వుండటమే."

* * * *

కృష్ణమూర్తి మనసు చాలా చికాగ్గా వుంది. కుటుంబ సమస్యలు చాలా భయంకరంగా కనిపిస్తున్నాయి.

కాసేపు ప్రశాంతత కోసం సముద్రపు ఒడ్డుకు వచ్చాడు.

ఎగిరిపడే కెరటాల్ని చూస్తున్నాడు. ఆ వాతావరణం కోసం ఎక్కడెక్కడ్నుంచో వచ్చే



## మంత్రవాది మహేశ్వర్

జనాన్ని చూస్తున్నాడు. జంటలుగా వచ్చే వారి ఆనందాన్ని చూసి ఈర్ష్య పడ్డాడు. వారి ఆనందం చిరకాలం నిలవాలంటే తన కుటుంబ పరిస్థితులు వారికి రాకూడదనుకున్నాడు –

పెద్దబ్బాయి కాలేజీ డొనేషను....

ఆఖరివాడికి పుస్తకాలు...

మందుల ఖర్చు ... డాక్టరు ఫీజు.

పెరిగిన ఇంటి అద్దె.....

పేరుకుంటున్న అప్పు ... వరుసగా కనిపిస్తున్నాయి.

'ఈ సమస్యల నుంచి విముక్తికి ఆత్మహత్య చేసుకోవడమేనా అనిపించిందో క్షణం.

'సంసారం సాగరం' గుర్తొచ్చి అక్కడా వుండ బుద్ధి కాలేదు. అక్కడే వున్న పాండురంగస్వామి దేవాలయానికి వచ్చేశాడు.

'నువ్వు చేసిన తప్పుకి నీ వాళ్ళని రోడ్డు మీదకు



ఒకే దఫాలో
ఉత్తీర్ణులు కండి!
M.A.,
సెకండ్ క్లాస్‌కు పూర్తి హామీ
ALSO
M.Com., B.A., B.Com.,
PROSPECTUS Rs.5/-(M.O)
SHANTHI TUTORIALS
HANUMAN PET,
VIJAYAWADA-520003
VTS/86

ఇంకా పొడుగు ఎదగండి
2" – 8"

నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగుకండి. ఆరోగ్యవంతులు అవండి స్త్రీ పురుషులకు ఎల్లరకు అనుకైనది దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు. వివరములకు హిందీలోగాని తెలుగులోగాని ఉచితం
NEW C.T. HOSPITAL
806, Dr. Mukerjee Nagar, Delhi-9.

తాజా వార్తలకు
నిజమైన వార్తలకి
న్యాయమైన
వ్యాఖ్యలకి
ఆంధ్రపత్రిక
చదవండి!


# బహుమతి

ఈడ్చుదామనా'

"నువ్వు చేయబోయే పాపం జన్మ జన్మలకూ నిర్మూలదు" పాండురంగస్వామి అన్నట్లని పించింది.

ఎందుకో ఎక్కడలేని ధైర్యం ఒంట్లోకి ప్రవేశించినట్లయింది

"చేతనైతే నీ సమస్యలు మరెవరికీ కలగకుండా జాగ్రత్త పడేలా చేయి" అని ఆ స్వామి అన్నట్లనిపించింది.

★ ★ ★ ★

పిలుపులంటే మూర్తికి చికాకే.... సమస్యే.... కానీ ఇప్పుడలా కాదు. అతను ప్రతి ఫంక్షన్‌కీ వెళ్ళకపోయినా "పెళ్ళి" అంటే వెళ్ళడం మానడు.

కేవలం జీతం రాళ్ళమీద బ్రతికే చాలామందికి మూర్తి ధోరణి ప్రత్యేకంగా కనిపించింది చాలా రోజులు.

ఓ రోజున చిన్నప్పటి ఫ్రెండు, ఆఫీసులోనే సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న కోదండరామయ్య ఆయన భార్యావచ్చి పెద్దకూతురు శైలజ పెళ్ళని తప్పకుండా రావాలనీ పత్రికిచ్చారు.

బాలాజీ భవన్‌లో నేపెళ్ళి.

చాలా ఆనందం కలిగింది మూర్తికి.

భార్యే అడిగింది, "ఏమండీ నెలాఖరులో యిదో ఖర్చామనకి"

"వెళ్ళకపోతే ఎలాగ చెప్పు" అన్నాడు.

★ ★ ★ ★

కోదండరామయ్య పెళ్ళి ఏర్పాట్లు ఘనంగా చేశాడు.

చదివింపుల కార్యక్రమం అవుతోంది.

అంతా హడావిడిగా వుంది

మూర్తి ఓ కవరు తీసుకొచ్చి చదివింపుగా కాకుండా పెళ్ళికూతురు చేతిలో పెట్టేడు. ఓ చిన్న నవ్వు నవ్వి, మొహమాటంగా తీసుకుని అక్కడి పెద్ద పళ్ళెంలో పెట్టేసింది.

అంతా వెళ్ళిపోయాక, హడావిడి తగ్గాక వచ్చిన ప్రజెంటేషన్స్ చూసుకుంటూండగా ఓ కవరు కనిపించింది. అందులో "గిఫ్ట్ చెక్" వుంది. ఇచ్చిందెవరో మధు చక్రవర్తి. అలా రెండు మూడు కవర్లు. ఆ తరువాత మరో కవరు. కాగితం ఒక్కటే వుంది.. . తీసి చదివితే–

చిరంజీవి సౌభాగ్యవతి శైలజ,

పసుపు కుంకుమలతో పది కాలాలపాటు చల్లగా వుండమ్మా

నా జీవితంలా మరొకరి జీవితం నరకం కాకూడదనే తపనతో వ్రాస్తున్నాను ఈ రోజున "పెళ్ళి" అన్న మాట వినబడితే నాలో కలిగే భయానికి కారణం 'పరిస్థితులు'. కొత్తలో పెద్దవాళ్ళు చెప్పిన దానిని కాదనలేక సంసారాన్ని పెంచుకున్నాను. ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచనే లేదు అప్పట్లో.... రేపు పిల్లలకి ఏం దారి చూపిస్తాను అన్న భావనే రాలేదు.

నేను కళ్ళు తెరిచేసరికి పరిస్థితులు నా చేతుల్లో లేవు. ఆనందంగా వుండాల్సిన భార్య– అనారోగ్యంతోను, ఆడుతూ పాడుతూ వుండాల్సిన పిల్లలు క్రమశిక్షణ లేకుండాను తయారయ్యారు. బయటి పిల్లలతో పోల్చుకుని 'నువ్వు మాకేం చేస్తున్నావు' అని ప్రశ్నిస్తున్నారు

నిజమే– వాళ్ళ సరదాలు ఏం తీర్చానని నేను.

ఒకోసారి ఈ పరిస్థితులు, ఇబ్బందులు గుర్తొచ్చేసరికి పెళ్ళెందుకు చేసుకున్నాను అనిపిస్తుంది నిజమే. మనిషికి పెళ్ళి అవసరమే. కానీ ఒక తోడు కోసం ... ఒంటరితనంతో జీవితాన్ని ఎదిరించలేక....

పెద్దవాళ్ళ మాటలు అలా వుండడానికి అప్పటి పరిస్థితులు వేరు కాలం మారిపోయింది. మనమూ మారాలి. మారిన కాలంతో మనం మారకపోతే ఎదురయ్యేవి నా పరిస్థితులే.

ఎవరైనా పెళ్ళికి పిలిస్తే వెడతాను. అయితే అందరూ ఇచ్చేలాంటి బహుమతుల్ని నేనివ్వలేను.

నా పరిస్థితి ఇదని– దానిక్కారణం ముందు చూపు లేకపోవడమని నా అనుభవం మరో జంటకి జీవితపాఠం కావాలనే కోరికతో యిలా వ్రాస్తుంటాను అదే నా "బహుమతి"

అనుక్షణం సమస్యలెదుర్కోలేని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకోవాలనిపించి కుటుంబం మరింత ఛిన్నాభిన్న మవుతుందని అది సరియైన ఆలోచన కాదని– ఈ పరిస్థితి ఎవరికీ రాకుండా చేయడానికైనా నేను జీవించి వుండాలనీ అనుకుంటూ వుంటాను.

మిమ్మల్ని బాధ పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇది వ్రాయలేదని గ్రహిస్తే చాలు. ఇట్లు,

కృష్ణమూర్తి

చదవగానే శైలజ కళ్ళవెంట బొటబొటా నీటి బొట్లు రాలాయి.

అన్ని బహుమతుల్లో తనకి అదే విలువైనదిగా అనిపించింది.

★ ★ ★ ★

మూర్తి మర్నాడు ఆఫీసులో సెక్షనుకు వెళ్ళిబోతుండగా కేంటిన్ ప్రక్కగా నిలబడ్డ కోదండరామయ్య గారితో ఎవరో ఆఫీస్ స్టాఫ్ మాట్లాడు తున్నారు

"పెళ్ళి బ్రహ్మాండంగా చేశారండి అవును కృష్ణమూర్తి ఏదో కవరిచ్చినట్టున్నాడు. అందరికీ యిచ్చేలాంటిదేనా" అంటూ హేళనగా నవ్వారు.

"నిజమే.. అతనిచ్చింది అందరికీ అలాగే కనిపిస్తుంది. కానీ అందులో ఎవరూ అందించని, అందించలేని విలువైన సందేశం వుంది. అల్లుడు కూడా చాలా సంబరపడ్డాడు దానిని ఫ్రేమ్ కట్టించి బీరువాలో భద్రపరచమని అమ్మాయితో చెప్పాడట. బహుమతుల నాశించి ఎవరినీ పిలవం.... వారు మంచి మనసుతో ఆశీర్వదించాలని కోరుకుంటాం.... అంటూ కోదండరామయ్య గారు అంటూంటే ఆ మాటలు మూర్తి చెవిన పడ్డాయి

ఆనందంతో కళ్ళు చెమర్చాయి. తనని ఈ రోజుల్లోనూ సవ్యంగా అర్థం చేసుకోగలిగే మనుషులున్నందుకు. □